# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 267 | వరంగల్ | శుక్రవారం, 24 జూలై 2026 | పేజీలు : 02





సేవ కార్యక్రమాలు చేపట్టడమే కర్తవ్యం : సుధాకర్ రెడ్డి 2



# యాదాద్రి క్షేత్రంలో వరుణ యాగం

**పాలకుర్తి వాణి, యాదాద్రి భువనగిరి :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్ & ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జనగామ డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ లకావత్, దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్ పాల్గొన్నారు. అనంతరం వారికి వేదమంత్రాలు మధ్య స్వామి వారి ఆశీర్వచనలు అందించి ఆశీర్వదించారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మి నారాయణ లకావత్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) కార్యక్రమంపై నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ SIR ఇన్‌చార్జి ఎమ్మెల్సీ శంకర్ నాయక్, పార్లమెంట్ కోఆర్డినేటర్ నాజీర్, జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మి నారాయణ లకావత్, యాదగిరిగుట్ట దేవాలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు డాక్టర్ లక్ష్మి నారాయణ లకావత్, నియోజకవర్గ కోఆర్డినేటర్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.సమావేశంలో SIR కార్యక్రమం పురోగతి, బూత్ స్థాయిలో జరుగుతున్న ఫారమ్‌ల పరిశీలన, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, BLAలు పార్టీ నాయకుల సమన్వయం, ఇంటింటి ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేయడం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ SIR ప్రక్రియను మరింత వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి BLA తన బాధ్యతను పూర్తి నిబద్ధతతో నిర్వహించాలని, అలసత్వం ప్రదర్శించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ SIR ప్రక్రియపై అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** NEET పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ జనగాం జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో దేవరుప్పుల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, NEET పేపర్ లీక్‌తో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇలాంటి ఘటనలు దేశ విద్యా వ్యవస్థపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర అనుమానాలకు దారితీస్తున్నాయని పేర్కొన్నారు.పేపర్ లీక్‌కు బాధ్యులైన వారిపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసులు దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, విద్యార్థుల గొంతు నొక్కే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సహించదని స్పష్టం చేశారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను అణచివేయడం కాకుండా వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.








## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** దేవరుప్పుల మండలంలోని బంజారా తండా, దారవత్ తండా, దేవరుప్పుల, మాన్‌పడ్ గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ పెద్దలను కోల్పోయిన వారి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని వారికి భరోసా కల్పించారు.ప్రభుత్వం తరపున అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలు, అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి కష్టసమయంలోనైనా తాము అండగా ఉంటామని, బాధిత కుటుంబాలకు అన్ని విధాలా సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### గణేష్ గౌడ్ కు పరామర్శ





**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం తొర్రూరు (j) గ్రామానికి చెందిన రాష్ట్ర కార్యదర్శి ఓ బి సి, టి పి సి సి. పులి గణేష్ గౌడ్ తల్లి పులి రుక్కమ్మ ఇటీవల మరణించిన విషయాన్ని తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పులి గణేష్ గౌడ్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రుక్కమ్మకి పూలదండతో నివాళులర్పించి అశ్రునివాళ్లు అర్పించినారు వారి కుటుంబాన్ని పులి గణేష్‌గౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చినారు వారికి ప్రగడ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి** : కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న Special Intensive Revision (SIR) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు, ప్రతి అర్హుడైన పౌరుని ఓటు హక్కును పరిరక్షించే లక్ష్యంతో గూడూరు లో బీఎస్ఆర్ ఆధ్వర్యంలో SIR అవగాహన సదస్సు నిర్వహించారు.మాజీ మంత్రి, ఎర్రబెల్లి దయాకర్ రావు సూచన మేరకు, బీఆర్ఎస్ పార్టీ గూడూరు గ్రామ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ శ్రీ వీరమనేని సోమేశ్వర్ రావు మాట్లాడుతూ, SIR అనేది కేవలం ఓటరు జాబితా సవరణ కార్యక్రమం మాత్రమే కాదని, ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అత్యంత కీలక ప్రక్రియ అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, పేర్లు లేకపోతే నమోదు చేసుకోవాలని, తప్పులు ఉంటే వెంటనే సరిచేయించుకోవాలని, చిరునామా మార్పులు, ఇతర వివరాల సవరణలు చేయించుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు.ఓటు హక్కు ప్రతి భారత పౌరుని రాజ్యాంగబద్ధమైన హక్కు. ప్రజాస్వామ్యానికి పునాది ఓటు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించాలి. ఒక్క అర్హుడూ ఓటు హక్కుకు దూరం కాకూడదు" అని వీరమనేని సోమేశ్వర్ రావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కడుదుల కరుణాకర్ రెడ్డి, పులి ఐలోని,వడ్లకొండ అరుణ సత్తిరెడ్డి, నక్క నాగయ్య, పనికర చేరాలు, గుగ్గిళ్ళ అశోక్, గుగ్గిళ్ళ రామస్వామి, మడత రాజు, మాచర్ల అనిల్, బెల్లి సోమయ్య, బెల్లి ప్రవీణ్ పాల్గొన్నారు.



# సేవ కార్యక్రమాలు చేపట్టడమే కర్తవ్యం

**ఘనంగా లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ప్రమాణ స్వీకారోత్సవం**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి** : లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా లయన్స్ క్లబ్ 320 F జిల్లా గవర్నర్ లయన్ నరహరి సుధాకర్ రెడ్డి హాజరై నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా పోగు శ్రీనివాస్, కార్యదర్శిగా దేవసాని కృపాకర్, కోశాధికారిగా చిదురాల మహేందర్ ప్రమాణ స్వీకారం చేశారు. వీరితో పాటు నూతన కార్యవర్గ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు.ముఖ్య అతిధి నరహరి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో ముందుండి పనిచేస్తూ సమాజ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తోందని అన్నారు. పేదలు, నిరుపేద కుటుంబాలు, విద్యార్థులు, వృద్ధులు, దివ్యాంగులు మరియు అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించడం ద్వారా సమాజంలో సేవా స్ఫూర్తిని పెంపొందించడంలో లయన్స్ క్లబ్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.పాలకుర్తి ప్రాంతంలో కూడా ప్రజలకు ఉపయోగపడే విధంగా మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టాలని నూతన కార్యవర్గానికి సూచించారు. వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, విద్యార్థులకు విద్యా సహాయం, పేదలకు అవసరమైన వస్తువుల పంపిణీ, పర్యావరణ పరిరక్షణ, పారిశుద్ధ్య కార్యక్రమాలు వంటి సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.నూతన అధ్యక్షుడు పోగు శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పాలకుర్తి ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి, సభ్యుల సహకారంతో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. క్లబ్‌ను మరింత బలోపేతం చేసి, సేవా కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. పాలకుర్తి నూతన లయన్స్ క్లబ్ మొదటి జిల్లా ఉప గవర్నర్ లయన్ రెడ్డి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో రెండవ ఉప గవర్నర్ రేవూరి రమణ రెడ్డి, ముచ్చ రాజిరెడ్డి, కే రాజేందర్ రెడ్డి, ఎర్రబెల్లి రాఘవరావు,డాక్టర్ మంద బుచ్చి రెడ్డి ,పాము శ్రీనివాస్, చొప్పరి సోమయ్య, రీజియన్ చైర్మన్ జైన రమేష్, జోన్ చైర్మన్ పన్నీరు సారంగపణి, జైపాల్ రావు, రాపాక విజయ్,చారగొండ్ల ప్రసాద్,లయన్స్ క్లబ్ సభ్యులు, మాజీ అధ్యక్షులు, నూతన కార్యవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



# 26న కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయండి

పాలకుర్తి వాణి, పాలకుర్తి : ఈ నెల 26న జరగనున్న కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు.గురువారం పాలకుర్తి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు మారం రవికుమార్ ఆధ్వర్యంలో వివిధ కుల సంఘాల నాయకులను, నేరుగా కలసి ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఈ చారిత్రాత్మక ఘట్టంలో పాల్గొనేందుకు వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజలు భారీగా తరలిరావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు, మండల ఉపాధ్యక్షుడు పబ్బా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీక్‌పై కాంగ్రెస్ నిరసన

**పాలకుర్తి వాణి, కొడకండ్ల** : నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ కొడకండ్ల మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కొడకండ్ల ముండ్రాయి రోడ్డుపై కాంగ్రెస్ నాయకులు రాస్తారోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ, NEET పేపర్ లీక్‌తో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇలాంటి ఘటనలు దేశ విద్యా వ్యవస్థపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర అనుమానాలకు దారితీస్తున్నాయని పేర్కొన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



# స్వదేశానికి బయలుదేరిన మంత్రి సీతక్క



**పాలకుర్తి వాణి, హైదరాబాద్** : అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకుని భారతదేశానికి తిరుగు ప్రయాణం అవుతున్న రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క) కి అమెరికాలో ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా అమెరికాలోని ప్రముఖ వైద్యులు డా. హనుమండ్ల రాజేందర్ రెడ్డి , వారి సతీమణి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన వీడ్కోలు మీట్లో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రసంగిస్తూ, మంత్రి సీతక్క అమెరికా పర్యటన తెలంగాణ ప్రజలను, ప్రవాస తెలంగాణ వాసులను దగ్గర చేసిన విజయవంతమైన పర్యటనగా అభివర్ణించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రవాస భారతీయులకు వివరించడంలో మంత్రి సీతక్క పాత్ర ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు.మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, అమెరికాలోని తెలంగాణ తెలుగు అసోసియేషన్ (TTA) ప్రతినిధులు, ప్రవాస తెలంగాణ ప్రజలు అందించిన ఆత్మీయ ఆదరణకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ప్రజలు రాష్ట్ర అభివృద్ధికి భాగస్వాములు కావాలని, భాష, సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అమెరికాలోని పలువురు తెలంగాణ ప్రవాసులు, TTA ప్రతినిధులు, సామాజిక సేవా సంస్థల సభ్యులు, ప్రముఖులు పాల్గొని మంత్రి సీతక్క కి ఘనంగా వీడ్కోలు పలికారు.

# ఆ సార్లు మాకొద్దు..

**పాలకుర్తి వాణి, దేవరుప్పల** : దేవరుప్పుల మండలం, సింగరాజు పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో గత కొద్ది సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న కొందరు ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ,విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపించారు.ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు పాఠశాల యాజమాన్యం,విద్యాశాఖ అధికారులకు వినతిపత్రాలు సమర్పించడంతో పాటు ధర్నాలు నిర్వహించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సోమవారం గ్రామ సర్పంచ్ కొండ ఊర్మిళ మల్లారెడ్డి ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, యువత,గ్రామ పెద్దలు పాఠశాల ఎదుట ఆందోళన నిర్వహించి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సంబంధిత ఉపాధ్యాయులను వెంటనే బదిలీ చేసి,విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించే ఉపాధ్యాయులను నియమించాలని వారు డిమాండ్ చేశారు.

# మున్సిపాలిటీ అభివృద్ధి కృషి

**చైర్మన్ వినయ్ కుమార్**



పాలకుర్తి వాణి, స్టేషన్ ఘన్పూర్ : ఎంపీ డాక్టర్. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో స్టేషన్ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డు మోడల్ కాలనీలో సీసీ రోడ్ల యొక్క పనులను స 18 వ వార్డు కౌన్సిలర్ పొన్న రవన్న మున్సిపల్ చైర్మన్ వినయ్ కుమార్ ప్రారంభించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.
ఈ కార్యక్రమంలో.. కౌన్సిలర్ హరినాథ్,కాంగ్రెస్ నాయకులు పెసరు సారయ్య గట్టు రమేష్,పొన్నం రాజయ్య,తోకల రాజు గారు..స్థానిక నాయకులు బొజ్జ రాజు కమల్ పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341